Happy Sankranti
ఆంధ్రజ్యోతి
నల్లగొండ
5
సోమవారం 15 జనవరి 2024

హెల్ప్‌లైన్ నంబర్లు

దివ్యాంగులు, సీనియర్ సిటిజన్స్ సంక్షేమ శాఖ టోల్‌ఫ్రీ నెంబర్ 18005728980

నల్లగొండ	: 18004251442
యాదాద్రి	: 1800 425 7106
సూర్యాపేట	: 1800 425 1972

చికెన్ ధరలు

గుడ్డు డజన్ ధర : 84

జిల్లా	లైవ్	డ్రెస్	స్కిన్‌లెస్
యాదాద్రి	రూ.124	180	205
సూర్యాపేట	రూ.120	175	190
నల్లగొండ	రూ.124	180	205

ఉష్ణోగ్రత గరిష్ఠం 30.0 । కనిష్ఠం 18.4

గత ప్రభుత్వం అవినీతిపై చర్యలు

● పదేళ్లలో ఆ ప్రభుత్వం చేసిందేమీ లేదు ● మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ వెంకట్‌రెడ్డి

నల్లగొండ, జనవరి 14: గత ప్రభుత్వం చేసిన అవినీతిపై విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి స్పష్టం చేశారు. నల్లగొండ జిల్లా కేంద్రంలోని తన క్యాంపు కార్యాలయంలో ఆదివారం సాయంత్రం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలో పెండింగ్ ప్రాజెక్టులన్నీ పూర్తి చేస్తామని తెలిపారు. ఎంజీయూలో రూ.10కోట్లతో హాస్టల్ భవన నిర్మాణం చేపట్టనున్నట్లు ఆయన వెల్లడించారు. నల్లగొండ, ముషంపల్లి, కన్నెకల్ మీదుగా తిప్పర్తి వెళ్లేలా రూ.100కోట్లతో రోడ్ల పనులకు త్వరలో శంకుస్థాపన చేస్తామన్నారు. నల్లగొండ నియోజకవర్గంలోని గుండ్లపల్లి నుంచి రేగట్టె వరకు రూ.30కోట్లతో డబుల్ రోడ్ల పనులను, అదేవిధంగా దర్వేశీపురం నుంచి దోరేపల్లి వరకు రూ.34 కోట్లతో చేపట్టే డబుల్ రోడ్ల పనులకు పది రోజుల్లో టెండర్లు ఆహ్వానించనున్నట్లు తెలిపారు. విలేకరుల సమావేశంలో మునిసిపల్ ఇన్‌చార్జి చైర్మన్ అబ్బగోని రమేష్‌గౌడ్, జడ్పీటీసీ లక్ష్మయ్య, పాల్గొన్నారు.

తెలుగు ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు

● రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి



నల్లగొండ, జనవరి 14: సంస్కృతి, సంప్రదాయాలు, అష్ట ఐశ్వర్యాలు, ఆనందోత్సాహాల నడుమ తెలుగు ప్రజలు సంక్రాంతి సంబరాలను జరుపుకోవాలని రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. సంక్రాంతి పండుగ ప్రతీ ఒక్కరిలో వెలుగులు నింపాలని కాంక్షించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర ప్రజల జీవితాల్లో వెలుగు నింపే విధంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామన్నారు. గత ప్రభుత్వం చేయలేని సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతుందన్నారు. రాష్ట్ర ప్రజలకు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.



నేడే సరదాల.. సంక్రాంతి

● ఊరూరా భోగి మంటలు, రంగవల్లులు, హరిదాసు కీర్తనలు
● పతంగులు ఎగురవేస్తూ యువత, పిల్లల కేరింతలు
● ఇంటింటా సంక్రాంతి సందడి



ఆకాశంలో ఉన్న రంగులు వాకిటవాలి సింగిడైన వేళ. ఆడపడుచుల సందడికి ప్రకృతి పులకించిన సమయాన. చిన్నా పెద్ద అంతా సంబురమే. కొత్త అల్లుళ్ల రాక, కోడి పందేల సందడి. డూడూ బసవన్నల సంచారం, హరిదాసుల కీర్తనలతో సరదాల సంక్రాంతి సంబురాలు తెచ్చింది. మూడు రోజుల ముచ్చటైన పండుగను అంతా ఘనంగా జరుపుకుంటున్నారు. ఆదివారం తెల్లవారుజామునుంచే మొదలైన భోగి వేడుకలు కన్నుల పండువగా జరగగా, ఉమ్మడి జిల్లావ్యాప్తంగా గోదాదేవి, రంగనాయకుల కల్యాణం వైభవంగా నిర్వహించారు. నేడు జరిగే సంబురాల సంక్రాంతికి అంతా సిద్ధమయ్యారు. రేపు కనుమకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసుకున్నారు.



నల్లగొండ కల్చరల్: తెలుగు ప్రజల పెద్ద పండుగ సంక్రాంతి. మూడు రోజుల సంబురాల్లో భాగంగా తొలిరోజున ఆదివారం భోగి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉత్తరాయణ పుణ్యకాలం ప్రారంభానికి ముందు రోజు కష్టాలు తొలగిపోయి, అన్నీ శుభాలు సంప్రాప్తించాలని కోరుతూ భోగి మంటలు వేశారు. ఈ మంటల్లో చెడును వదిలించుకోవడానికి పాత సామగ్రిని దహనం చేయడం సంప్రదాయం. ఉమ్మడి జిల్లాలోని పట్టణాలు, పల్లెల్లో ఆదివారం తెల్లవారుజాము నుంచే భోగి వేడుకల సందడి మొదలైంది. ఊరు, వాడల్లో భోగి మంటలు వేసి వేడుకలు జరుపుకున్నారు. ఇళ్ల ముంగిట రంగురంగుల ముగ్గులు వేసి, ఆవుపేడతో తయారు చేసిన గొబ్బెమ్మలను పసుపు, కుంకుమలు, పుష్పాలతో అలంకరించారు. ముగ్గులతో ఇంటి ప్రాంగణాలను తీర్చిదిద్దారు.


సాధారణ స్థితికి జాతీయ రహదారులపై రద్దీ

చౌటుప్పల్ రూరల్, బీబీనగర్: గత మూడు రోజుల నుంచి హైదరాబాద్-విజయవాడ 65వ నంబర్ జాతీయ రహదారిపై కొనసాగిన సంక్రాంతి వాహనాల రద్దీ ఆదివారం తగ్గింది. చౌటుప్పల్ మండల పరిధిలోని పంతంగి టోల్‌ప్లాజా వద్ద సాధారణ రోజుల్లో 35వేల నుంచి 40వేల వాహనాల రాకపోకలు సాగించగా, మూడు రోజుల నుంచి విజయవాడ వైపు బైక్‌లు, ఆటోలు మినహాయించి 60వేలకు పైగా వాహనాలు వెళ్లినట్టు తెలుస్తోంది. గత సంవత్సరం కంటే 15 వేలకు పైగా వాహనాలు అదనంగా వెళ్లినట్టు జీఎంఆర్ తెలిపింది. హైవేపై రాకపోకలు తగ్గడంతో పంతంగి టోల్‌ప్లాజా బోసిపోయింది. బీబీనగర్ పరిధిలోని గూడూరు టోల్‌ప్లాజా వద్ద కూడా రద్దీ సాధారణంగా ఉంది.



నల్లగొండ రామాలయంలో గోదాదేవి కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

ఉత్సాహంగా.. భోగి



జిల్లాకేంద్రంలో వేసిన భోగి మంటలు

కమనీయం గోదాదేవి కల్యాణం

నల్లగొండ కల్చరల్: ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా గోదా రంగనాధస్వామి దివ్య కల్యాణ మహోత్సవం అంగ రంగ వైభవంగా జరిగింది. మాంగళ్యం తంతునానేనా.. అంటూ వేద పండితుల మంత్రోచ్చరణల నడుమ ఆదివారం రాత్రి శ్రీ గోదా రంగనాధస్వామి కల్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. రెండో భద్రాద్రిగా పేరొందిన జిల్లాకేంద్రంలోని రామగిరి శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో శ్రీమాన్ నల్లాన్ చక్రవర్తుల రామకృష్ణామాచార్య ఆధ్వర్యంలో జరిగిన కల్యాణ మహోత్సవంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



పేటెంట్‌కు పోటు.. చేనేతకు చేటు

» పోచంపల్లి ఇక్కత్ డిజైన్లతో ప్రింటింగ్ చీరలు » డిజైన్ల చౌర్యంపై రాష్ట్రపతికి విన్నవించిన చేనేత నాయకులు
» సూరత్‌లోని పవర్‌లూమ్‌లపై పోచంపల్లి ప్రింటెడ్ చీరలు » ఇక్కత్ పేటెంట్ రైట్లను పరిరక్షించాలని చేనేత కార్మికుల డిమాండ్



ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన పోచంపల్లి చేనేత టైఅండ్‌డై ఇక్కత్ పట్టుచీరల డిజైన్లకు ప్రమాద ఘంటికలు మోగుతున్నాయి. పేటెంట్ హక్కు కలిగిన పోచంపల్లి చేనేత ఇక్కత్ పట్టుచీరల డిజైన్లు (డూప్లికేషన్) కాపీకి గురవుతున్నాయి. భౌగోళిక గుర్తింపు (జియోగ్రాఫికల్ ఇండికేషన్ యాక్ట్-జీఐఏ) ట్యాగ్ కలిగిన పోచంపల్లి ఇక్కత్ డిజైన్లను కొందరు బడా వ్యాపారులు కాపీ కొట్టి పవర్‌లూమ్‌లపై ప్రింటెడ్ పాలిస్టర్ చీరలను తయారుచేయించి విక్రయిస్తున్నారు. ఇవి మార్కెట్లో అతి తక్కువ ధరకే దొరుకుతుండటంతో చేనేత మగ్గాలపై కళాత్మకంగా ఎంతో శ్రమించి రూపొందించిన డిజైన్లతో నేసే ఇక్కత్ పట్టుచీరలకు డిమాండ్ పడిపోతోంది. చేనేత కార్మికులకు ఉపాధి కల్పించలేని స్థితిలో నేడు చేనేత ఇక్కత్ చీరల తయారీదారులు ఉన్నారు. నేసిన వస్త్రాలకు మార్కెట్ లేకపోవడంతోపాటు ప్రింటెడ్ చీరలతో తాము తీవ్రంగా నష్టపోతున్నామని చేనేత ఇక్కత్ వస్త్రవ్యాపారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పేటెంట్ హక్కులు పొందిన పోచంపల్లి చేనేత టైఅండ్‌డై ఇక్కత్ డిజైన్ల చౌర్యాన్ని అరికట్టి పేటెంట్ హక్కులను పరిరక్షించాల్సిందిగా వేడుకుంటున్నారు.

- భూదాన్‌పోచంపల్లి

అగ్గిపెట్టెలో పట్టేంత చీరను నేసి భారతీయ సంస్కృతిని ప్రపంచ నలు దిశలా వ్యాపింపజేసిన కళా ప్రతిభ యాదాద్రి భువనగిరి జిల్లా భూదాన్‌పోచంపల్లి చేనేత కళాకారులది. రాట్నం నుంచి దారం వడికి పోగుపోగును ఏకంచేసి రంగురంగులతో చిత్రమైన చీరను నేసే పనితనం ఇక్కడివారిది. 50ఏళ్ల శ్రమకు నిలువెత్తు నిదర్శనంగా చేనేత డిజైన్‌కు పేటెంట్ హక్కును పొందిన ఘనత ఈ గడ్డదే. కానీ, ప్రైవేటు పవర్ మిల్లులు చేనేత కార్మికుల కష్టాన్ని కాపీ కొడుతున్నారు. పేటెంట్ హక్కును కాలరాస్తున్నారు. కృత్రిమ ఉత్పత్తుల కంటే సహజసిద్ధంగా తయారైన ఉత్పత్తులకు ప్రజల్లో ఆదరణ ఉంటుంది. ఈ క్రమంలోనే చేనేత ఇక్కత్, ఖాదీ వస్త్రాలకు జాతీయ, అంతర్జాతీయ మార్కెట్లో అనూహ్యంగా డిమాండ్ పెరిగింది. ఇదే అదనుగా కొందరు అసలుకు నకిలీవి సృష్టించి వినియోగదారులను దారుణంగా మోసగించడమే కాకుండా చేనేత కార్మికుల పొట్టకొడుతున్నారు. మార్కెట్లో ఉండే నూటికి తొంభై షోరూముల్లో అసలైన చేనేత వస్త్రాల పేరిట పవర్‌లూమ్ ఉత్పత్తులను విక్రయిస్తున్నారు. సంబంధిత అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో అక్రమార్కులకు ఎదురు లేకుండాపోతోంది. జీఐఏ ట్యాగ్ కలిగిన ఇక్కత్ డిజైన్లను కొందరు బడా వ్యాపారులు డూప్లికేషన్ చేసి విక్రయిస్తున్నారు. నేతన్న నేసే పట్టుచీర డిజైన్‌ను బట్టి గరిష్ఠంగా రూ.20వేలు పలుకుతుండగా ప్రింటెడ్ పట్టుచీరల పేరుతో వస్తున్న చీరలు కేవలం రూ.600కే మార్కెట్లో దొరుకుతున్నాయి. దీంతో వినియోగదారులు ప్రింటెడ్ చీరల వైపే మొగ్గు చూపుతున్నారు. ఫలితంగా పట్టుచీరల బ్రాండ్ ఇమేజ్ దెబ్బతినడంతోపాటు చేనేత వృత్తిదారులు తీవ్రంగా నష్టపోతున్నారు. ఉమ్మడి నల్లగొండ, రంగారెడ్డి, వరంగల్ జిల్లాల్లో 52వేల మంది చేనేత వృత్తిదారుల జీవనోపాధిపై ప్రింటెడ్ చీరలు అశనిపాతంగా మారాయి. చేనేత ఇక్కత్ డిజైన్లు కాపీకి గురికాకుండా ప్రభుత్వం పటిష్టమైన చర్యలు తీసుకోవాలని చేనేత సంఘాల ప్రతినిధులు డిమాండ్ చేస్తున్నారు.

భారీగా నష్టపోతున్న పోచంపల్లి ఇక్కత్ చీరల వ్యాపారులు

ఉమ్మడి నల్లగొండ, వరంగల్, రంగారెడ్డి జిల్లాల్లో సుమారు 12 వేలమంది చేనేత కళాకారులు జియోట్యాగ్ కలిగి ఉన్నారు. ప్రభుత్వ గణాంకాల ప్రకారం ఒక జియో ట్యాగ్ కళాకారుడితోపాటు మరో ఇద్దరు అనుబంధ చేనేత కళాకారులు ఉంటారు. ఈ లెక్కన 36వేలమంది చేనేత కళాకారులు నేరుగా ఈవృత్తిలో ఉన్నారు. నెలకు ఒక చేనేత కుటుంబం ఐదు చీరలు తయారుచేస్తోంది. ఇలా తయారైన చీరల తో భూదాన్‌పోచంపల్లిలోనే రూ.40 కోట్ల మేరకు వ్యాపారం జరిగేది. ప్రస్తుతం ప్రింటెడ్ చీరల రాకతో రూ.20 కోట్లకు పడిపోయింది. దీంతో వ్యాపారం సగానికి పడిపోయిందని చేనేత టైఅండ్‌డై ఇక్కత్ వస్త్ర వ్యాపారులు చెబుతున్నారు.





ప్రింటెడ్ చీరలను అదుపు చేయాలి



పేటెంట్ హక్కులు (జీఐఏ) జియో గ్రాఫికల్ ఇండికేషన్ యాక్ట్ పొందిన పోచంపల్లి ఇక్కత్ చీరలు ఎంతో కళాత్మకమైనవి. చేనేత మగ్గంపై ఇంటిల్లిపాది కార్మికులు పనిచేస్తే అద్భుతంగా తయారయ్యేవి. అలాంటి చీరలను పోలిన ప్రింటెడ్ చీరల తయారీని ప్రభుత్వం అరికట్టాలి. ఇటీవల భూదాన్‌పోచంపల్లి సందర్శించిన భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, రాష్ట్ర చేనేత శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు, కేంద్ర జౌళి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ రచనా సాహు దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లాం. గుజరాత్‌లో ప్రింటెడ్ చీరల తయారీని అరికట్టాలని, కల్యాణ లక్ష్మీ పథకం కింద లబ్ధిదారులకు నగదు సహాయంతోపాటు, పోచంపల్లి ఇక్కత్ పట్టు చీరలను వధువుకు ఇవ్వాలి. తద్వారా చేనేత కార్మికులకు, ఇక్కత్ వృత్తిని కాపాడిన వారవుతారు.

- రాపోలు శ్రీనివాస్,పోచంపల్లి చేనేత టైఅండ్‌డై ఇక్కత్ చీరల ఉత్పత్తి దారుడు

బడా వస్త్ర వ్యాపార సంస్థలపై విస్తృతంగా దాడులు చేస్తాం

పట్టుచీరల డిజైన్లకు పేటెంట్ హక్కులు ఉన్నాయి. పోచంపల్లి పట్టు చీరలను పోలిన ప్రింటెడ్ చీరలు సూరత్ నుం డి వస్తున్నాయి. షాపింగ్ మాల్స్, బడా వస్త్ర వ్యాపార సంస్థలు ప్రింటె డ్ వస్త్రాలు అమ్ముతున్నారనే విషయాన్ని గుర్తించి దాడులు నిర్వహిస్తు న్నాం. ఇక్కత్ డిజైన్‌ను కాపీతో ప్రింట్ చేసి చీరలను విక్రయిస్తున్నా రు. చేనేత వృత్తిదారులకు ఇది తీరని నష్టం కలిగిస్తోంది. త్వరలో మాల్స్‌పై విస్తృతంగా దాడులు నిర్వహించి ఇక్కత్ డిజైన్ల డూప్లికేషన్‌పై కేసులు పెడతాం.

- వెంకటేశం, తెలంగాణ రాష్ట్ర ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారి

నేడు మూటా వ్యాపారులు సైతం ప్రింటింగ్ చీరల విక్రయాలు

పోచంపల్లి చేనేత టైఅండ్‌డై ఇక్కత్ పట్టు చీరల డిజైన్ల ప్రింటెడ్ చీరలు ఇప్పుడు గ్రామాల్లో మూటల వ్యాపారులు సైతం విక్రయాలు చేస్తున్నారు. గతంలో నగరాల్లోని పెద్ద పెద్ద మాల్స్‌లోనే లభించే ప్రింటెడ్ చీరలు ఇప్పుడు పల్లెల్లోనూ విరివిగా విక్రయాలు సాగిస్తున్నారు. ప్రింటెడ్‌చీరల అమ్మకాలను అరికట్టాల్సిన ప్రభుత్వ యంత్రాంగం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోంది. దీంతో పోచంపల్లి ఇక్కత్ చీరల మనుగడ ప్రశ్నార్థకంగా మారింది. చేనేత ఇక్కత్ డిజైన్ల చౌర్యాన్ని అరికట్టాల్సిందిగా చేనేత సంఘాల నాయకులు సర్వత్రా డిమాండ్ చేస్తున్నారు. ఇటీవల భూదాన్‌పోచంపల్లి సందర్శించిన భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు సైతం పోచంపల్లి ఇక్కత్ డిజైన్ల చౌర్యం గురించి వివరించిన చేనేత కళాకారులు ప్రభుత్వం పేటెంట్ హక్కులను పరిరక్షించాల్సిందిగా కోరారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం అధికారులు తనిఖీలు నిర్వహించి డిజైన్ల ప్రిం టింగ్‌ను అరికట్టి చేనే త కార్మికులను, కళాకారులను ఆదుకోవాల్సిందిగా కోరారు.

పోచంపల్లి బ్రాండ్ ఇమేజ్‌కు దెబ్బ

పట్టుదారానికి రంగులద్ది అద్భుతమైన డిజైన్లు కట్టి నేసే ఇక్కత్ పట్టు చీరకు బ్రాండ్ ఇమేజ్ ఉంది. ఈ చీరలకు మహిళల్లో విశేషమైన ఆదరణ ఉంది. పోచంపల్లి కేంద్రంగా తయారయ్యే పట్టుచీరలకు అంతర్జాతీయంగా మంచి గుర్తింపు ఉంది. అలాంటి పట్టు చీరల డిజైన్లను నిబంధనలకు తిలోదకాలిచ్చి పవర్‌లూమ్‌లపై ప్రింట్‌చేసి తక్కువ ధరలకు ఓపెన్ మార్కెట్లో విక్రయిస్తున్నారు. దీంతో పోచంపల్లి ఇక్కత్ చీర ధర పడిపోవడం, ఏది అసలు... ఏది నకిలీ అనేది గుర్తించలేకపోవడం, ఆన్‌లైన్‌లో మోసాలు జరగడంలాంటివి కూడా చోటు చేసుకుంటున్నాయి. గత కొన్నేళ్లుగా పోచంపల్లి డిజైన్లతో ప్రింటెడ్ పాలిస్టర్ చీరలు బహిరంగ మార్కెట్లో ముంచెత్తుతున్నాయి. ఈ చీరలు రూ.600నుంచి రూ.1000లోపు లభిస్తుండటంతో చాలామంది కొనుగోలుదారులు ప్రింటెడ్ చీరలకు ఆకర్షితులవుతున్నారు.

'న్యాయ్ యాత్ర'ను విజయవంతం చేయాలి



పెద్దకాపర్తి శివాలయంలో పూజలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు

చిట్యాలరూరల్, జనవరి 14: రాహుల్ గాంధీ నిర్వహించనున్న న్యాయ్ యాత్రను విజయవంతం చేయాలని డీసీసీ ఉపాధ్యక్షుడు కందిమళ్ల శిశుపాల్‌రెడ్డి అన్నారు. మణిపూర్ నుంచి మహారాష్ట్ర వరకు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ చేపట్టనున్న న్యాయ్ యాత్ర విజయవంతం కావాలని కాంక్షిస్తూ ఆదివారం పెద్దకాపర్తి శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో నీలకంఠం లింగస్వామి, కాటం వెంకటేశం, ఆంజనేయులు, అజిత్‌రెడ్డి, నర్సింహ, భిక్షం, కృష్ణ, శ్రీను, మధుసూదన్‌రెడ్డి, నాగరాజు, నరేష్, రవీందర్‌రెడ్డి, లింగయ్య, వెంకటేశం, యాదయ్య, రవి, భిక్షం, కృష్ణ, తిరుమలేష్ పాల్గొన్నారు.

అయోధ్య రాముడి అక్షింతలు పంపిణీ

పెద్దఅడిశర్లపల్లి, జనవరి 14: అయోధ్య రాముడి అక్షింతలను మండలంలోని అంగడిపేట ఎక్స్‌రోడ్డు, అంగడిపేట, పోతిరెడ్డిపల్లి, పీఏపల్లి, అక్కంపల్లి ఆర్‌అండ్‌ఆర్ కేంద్రంలోని రామాలయాల్లో అక్షింతలకు పూజలు చేసి, ఊరేగింపుగా ఇంటింటికీ వెళ్తూ అక్షింతలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కుక్కల గోవర్ధన్‌రెడ్డి, గోపిడి కిషన్‌రెడ్డి, వీరమళ్ల పరమేష, నెర్మటి సతీష్‌రెడ్డి, మంచాల బాబు, విడియాల రామయ్య, బొల్లు సత్యనారాయణ, వంగాల వెంకట్‌రెడ్డి, పాండుసేట్, వడ్లపల్లి శేఖర్‌రెడ్డి, గుండాల వెంకటేశ్వర్లు, సతీష్‌కుమార్, పున్న విజేందర్, తదితరులు ఉన్నారు.


కట్టంగూరు: మండలంలోని మునుకుంట్ల గ్రామంలో ఆదివారం ఆంజనేయ దేవస్థానానికి వచ్చిన భక్తులకు అయోధ్య అక్షింతలు, కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో నూకల సుధాకర్‌రెడ్డి, నూకల శంకర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, మండల వెంకన్న, సత్యనారాయణ, పసుల సైదులు, ముర్సు భిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.

తిరుమలగిరి(సాగర్): మండలంలోని కొంపెల్లి గ్రామంలో అయోధ్య రాముడి తలంబ్రాలను ఇంటింటికీ పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ యడవెల్లి దిలీప్‌రెడ్డి, సర్పంచ్ కొంసాని శ్రీనివాస్‌రెడ్డి, బీజేవైఎం జిల్లా నాయకుడు మెండె అనిల్‌కుమార్‌యాదవ్, కోడుమూరి నారాయణరెడ్డి, రామ్మూర్తి, సజ్జన్, తదితరులు పాల్గొన్నారు.



ఇంటింటికీ అయోధ్య రాముడి తలంబ్రాలు పంపిణీ చేస్తున్న నాయకులు

సంక్రాంతి శుభాకాంక్షలతో
BLOCKBUSTER నేడే చూడండి



సుదర్శన్ 35 ఎంఎం - ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
దేవి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్
శాంతి 70ఎంఎం ఎ/సి - నారాయణగూడ

విశ్వనాథ్ - కూకట్‌పల్లి	కోణార్క్ - దిల్‌సుఖ్‌నగర్
భ్రమరాంబ - కూకట్‌పల్లి	రాజధాని 70 - దిల్‌సుఖ్‌నగర్
ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి	ఏషియన్ సత్యం - అమీర్‌పేట్
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	సినీ ప్లానెట్ - కొంపల్లి
ఫోరం మాల్ - కూకట్‌పల్లి	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
ఆర్.కె. - బంజారాహిల్స్	ఏషియన్ రాధిక - కాప్రా
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్
గలేరియా - పంజాగుట్ట	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి
ఐకాన్ - హైటెక్‌సిటీ	మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్	మిరాజ్ సినిమాస్ - బాలానగర్
పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్	మిరాజ్ సినిమాస్ - చందానగర్
ప్రెస్టన్ మాల్ - గచ్చిబౌలి	లక్ష్మీనరసింహ - మియాపూర్
ఆట్రియమ్ - గచ్చిబౌలి	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
ఎస్2 నోమ - మల్లాపూర్	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	మూవీటైమ్ - అమీర్‌పేట
ఎం.పి మాల్ - కాచిగూడ	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
జిఎస్ఎమ్ - మదీనగూడ	టివోలి - సికింద్రాబాద్
నెక్లెస్ సత్వ - కవాడిగూడ	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
మంజీరామాల్ - కూకట్‌పల్లి	షా షహెన్‌షా - చింతల్
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి	లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్
మంత్రామాల్ - అత్తాపూర్	మూవీమ్యాక్స్ - మౌలాలి
సుధా - శాలిబండ	జె.పి.సినిమాస్ - చందానగర్

ACTION PACKED EMOTIONAL ENTERTAINER సంక్రాంతి శుభాకాంక్షలతో నేడే చూడండి



సంధ్య 35ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
మల్లిఖార్జున 70 ఎ/సి - కూకట్‌పల్లి
రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి	ఏషియన్ సత్యం - అమీర్‌పేట్
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	సినీ ప్లానెట్ - కొంపల్లి
ఫోరం మాల్ - కూకట్‌పల్లి	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
ఆర్.కె. - బంజారాహిల్స్	ఏషియన్ రాధిక - కాప్రా
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్
గలేరియా - పంజాగుట్ట	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి
ఐకాన్ - హైటెక్‌సిటీ	మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్	మిరాజ్ సినిమాస్ - బాలానగర్
పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్	మిరాజ్ సినిమాస్ - చందానగర్
ప్రెస్టన్ మాల్ - గచ్చిబౌలి	లక్ష్మీనరసింహ - మియాపూర్
ఆట్రియమ్ - గచ్చిబౌలి	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
ఎస్2 నోమ - మల్లాపూర్	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	మూవీటైమ్ - అమీర్‌పేట
ఎం.పి మాల్ - కాచిగూడ	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
జిఎస్ఎమ్ - మదీనగూడ	టివోలి - సికింద్రాబాద్
నెక్లెస్ సత్వ - కవాడిగూడ	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
మంజీరామాల్ - కూకట్‌పల్లి	షా షహెన్‌షా - చింతల్
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి	లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్
మంత్రామాల్ - అత్తాపూర్	మూవీమ్యాక్స్ - మౌలాలి
సుధా - శాలిబండ	జె.పి.సినిమాస్ - చందానగర్

సంక్రాంతి శుభాకాంక్షలతో
SANKRANTI KING నేడే చూడండి



దేవి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
అర్జున్ 70ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి
మెగా 70ఎంఎం ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్


ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి	ఏషియన్ సత్యం - అమీర్‌పేట్
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	సినీ ప్లానెట్ - కొంపల్లి
ఫోరం మాల్ - కూకట్‌పల్లి	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
ఆర్.కె. - బంజారాహిల్స్	ఏషియన్ రాధిక - కాప్రా
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్
గలేరియా - పంజాగుట్ట	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి
ఐకాన్ - హైటెక్‌సిటీ	మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్	మిరాజ్ సినిమాస్ - బాలానగర్
పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్	మిరాజ్ సినిమాస్ - చందానగర్
ప్రెస్టన్ మాల్ - గచ్చిబౌలి	లక్ష్మీనరసింహ - మియాపూర్
ఆట్రియమ్ - గచ్చిబౌలి	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
ఎస్2 నోమ - మల్లాపూర్	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	మూవీటైమ్ - అమీర్‌పేట
ఎం.పి మాల్ - కాచిగూడ	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
జిఎస్ఎమ్ - మదీనగూడ	టివోలి - సికింద్రాబాద్
నెక్లెస్ సత్వ - కవాడిగూడ	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
మంజీరామాల్ - కూకట్‌పల్లి	షా షహెన్‌షా - చింతల్
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి	లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్
మంత్రామాల్ - అత్తాపూర్	మూవీమ్యాక్స్ - మౌలాలి
సుధా - శాలిబండ	జె.పి.సినిమాస్ - చందానగర్

యాదగిరిక్షేత్రంలో భక్తుల సందడి



నిత్యపూజలు నిర్వహిస్తున్న అర్చకులు

యాదగిరిగుట్ట, జనవరి14: ప్రసిద్ధ పుణ్యక్షేత్రం యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి సన్నిధిలో ఆదివారం భక్తుల పూజల సందడి నెలకొంది. సంక్రాంతి సెలవుల నేపథ్యంలో ఇష్టదైవాల దర్శనం, మొక్కుపూజల నిర్వహణ కోసం యాత్రాజనులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. భక్తుల హరిహరనామ స్మరణలతో క్షేత్రం పులకించింది. స్వామివారి ధర్మదర్శనాలకు మూడు గంటలు, ప్రత్యేక దర్శనాలకు గంట సమయం పట్టినట్టు, సుమారు 35వేలకు పైగా భక్తులు యాదగిరిక్షేత్రాన్ని సందర్శించినట్టు దేవస్థాన అధికారులు తెలిపారు. ప్రభాతవేళ సుప్రభాతంతో స్వామిని మేల్కొలిపిన ఆచార్యులు నిత్యవిధి కైంకర్యాలు నిర్వహించి రాత్రి వేళ మహానివేదన, శయనోత్సవంతో ఆలయ ద్వార బంధనం గావించారు. కొండపైన ప్రధానాలయం, అనుబంధ పాతగుట్ట ఆలయాల్లో తిరుప్పావై వేడుకలు వైభవంగా నిర్వహించారు. ఆండాల్ అమ్మవారిని దివ్యమనోహరంగా అలంకరించి ప్రత్యేక వేదికపై తీర్చిదిద్ది పాశుర పఠనం జరిపిన పూజారులు పాశుర వైభవాన్ని వివరించారు. ధనుర్మాసోత్సవాల్లో భాగంగా మధ్యాహ్నం అనుబంధ పాతగుట్ట ఆలయంలో గోదారంగనాథుల తిరుకల్యాణోత్సవం సంప్రదాయరీతిలో చేపట్టి అమ్మవారికి ఒడి బియ్యం సమర్పణ పర్వాలను నిర్వహించారు. ఇదిలా ఉండగా కొండపైన ప్రధానాలయంలో రాత్రి వేళ గోదారంగనాథుల కల్యాణ పర్వాలు పాంచరాత్రాగమ శాస్త్రరీతిలో నేత్రపర్వంగా కొనసాగాయి. స్వామిని తెలంగాణ రాష్ట్ర డీజీపీ రవిగుప్తా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అటవీశాఖ ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ చిరంజీవి చౌదరి దంపతులు, మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి దర్శించుకున్నారు. వీరికి అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి, ప్రత్యేక దర్శన సౌకర్యం కల్పించారు. పూజల అనంతరం అర్చకులు వీరికి ఆశీర్వచనం నిర్వహించగా..దేవస్థాన అధికారులు స్వామివారి ప్రసాదాలను అందజేశారు. ఆలయ ఖజానాకు వివిధ విభాగాల ద్వారా రూ.45,52,569 ఆదాయం సమకూరినట్టు దేవస్థాన అధికారులు తెలిపారు.



కొండపైన ప్రధానాలయ ముఖమండపంలోని క్యూలైన్లలో భక్తుల రద్దీ

పట్టుబడ్డ గోల్డ్ హంట్ కపుల్స్

● రూ.3లక్షలు విలువైన ఆభరణాలు, స్కూటీని స్వాధీనం చేసుకున్న పోలీసులు



మర్రిగూడ మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో నిందితుల వివరాలు వెల్లడిస్తున్న సీఐ నవీన్‌కుమార్

మర్రిగూడ, జనవరి 14: అప్పులు చేసి మరీ ఆన్‌లైన్ బెట్టింగ్‌లో పెట్టారు. అందులో నష్టం రావడంతో, అప్పులు తీర్చే మార్గం లేక దొంగతనాలకు అలవాటుపడ్డారు. మహిళ మెడలోంచి పుస్తలతాడు అపహరించి సీసీ ఫుటేజీకి చిక్కిన ఈ భార్యాభర్తలకు సంబంధించిన వివరాలను నల్లగొండ జిల్లా నాంపల్లి సీఐ నవీన్, మర్రిగూడ ఎస్ఐ రంగారెడ్డి ఆదివారం వెల్లడించారు. నల్లగొండ జిల్లా చింతపల్లి మండలం పొలెంల తండాకు చెందిన సపావత్ రవి, సామ్య దంపతులు కుమారుడు వెంకటేశ్‌తో కలిసి 20 ఏళ్ల క్రితం హైదరాబాద్‌కు వలస వెళ్లారు. హైదరాబాద్‌లోని సంతోష్‌నగర్, సరళాదేవి కాలనీలో నివాసం ఉంటూ కూలీ పనులకు వెళ్తున్నారు. అయితే వెంకటేశ్‌కు 2020లో కుమారి అని యువతితో వివాహం అయింది. వీరికి ఓ ఎనిమిది నెలల చిన్నారి ఉంది. అయితే వెంకటేశ్ ఆటో డ్రైవర్‌గా పనిచేస్తూ ఆన్‌లైన్ బెట్టింగ్‌లో డబ్బు పెట్టేవాడు. అందులో సుమారు రూ.4లక్షల వరకు నష్టపోవడం, అప్పులు తీర్చే మార్గం కోసం దొంగతనాలకు అలవాటుపడ్డాడు. వెంకటేశ్‌కు అతడి భార్య కుమారి కూడా సహకరించడంతో ఇద్దరూ కలిసి దొంగతనాలు చేస్తున్నారు. అందులో భాగంగా ఈ నెల 11వ తేదీన మధ్యాహ్నం నల్లగొండ జిల్లా మర్రిగూడ మండలంలోని తిరుగండ్లపల్లి గ్రామానికి చెందిన చాట సునీత మండలకేంద్రానికి వస్తుండగా, అదే సమయంలో మాల్ నుంచి స్కూటీపై వస్తున్న వెంకటేశ్, కుమారి ఆమెను ఆపి ఎక్కడికి వెళ్లాలి అంటూ అడిగారు. సునీత మర్రిగూడ వెళ్లాలని చెప్పడంతో తాము కూడా అటే వెళ్తున్నామని, స్కూటీపై ఎక్కించుకున్నారు. మార్గమధ్యలోని ఎరుగండ్లపల్లి గ్రామశివారులో పత్తిమిల్లు సమీపంలో ద్విచక్ర వాహనం ఆపి ఆమె మెడలో ఉన్న మూడున్నర తులాల బంగారు పుస్తెల తాడు, తులంన్నర నల్లపూసల తాడును దోచుకున్నారు. సునీత కేకలు వేయడంతో అక్కడే ఉన్న కొంత మంది వెంబడించారు. వారు స్కూటీపై సుమారు 110కి.మీ వేగంతో వెళ్లడంతో దొరకలేదు. సునీత ఈ విషయమై పోలీసులకు ఫిర్యాదు చేయగా, పోలీసులు నాలుగు బృందాలుగా ఏర్పడి తనిఖీలు ప్రారంభించారు. నల్లగొండ జిల్లా నాంపల్లి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ నవీన్‌కుమార్, ఎస్ఐ రంగారెడ్డి పర్యవేక్షణలో ఆదివారం ఉదయం మండలంలోని సరంపేట ఎక్స్‌రోడ్డు వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా, అదే సమయంలో సపావత్ వెంకటేష్, కుమారి ఇద్దరూ కలిసి స్కూటీపై సరంపేట వెళ్తున్నారు. వీరిపై అనుమానం రావడంతో వారిని తనిఖీ చేశారు. వారినుంచి ఐదు తులాల బంగారం స్వాధీనం చేసుకున్నారు. వారిని పోలీస్‌స్టేషన్‌కు తరలించి, విచారించగా ఈ నెల 11న సునీతను స్కూటీపై ఎక్కించుకుని మార్గ మధ్యలో నిలిపి చోరీ చేసింది తామేనని ఒప్పుకున్నారు. వారి నుంచి మూడున్నర తులాల బంగారు గొలుసు, తులంన్నర నల్లపూసల తాడుతో పాటు స్కూటీని స్వాధీనం చేసుకున్నట్లు సీఐ నవీన్‌కుమార్ తెలిపారు. నిందితులను అరెస్టుచేసి దేవరకొండ కోర్టుకు రిమాండ్‌కు పంపినట్లు వివరించారు. ఇదిలా ఉంటే వెంకటేశ్, కుమారి వారి ఎనిమిది నెలల కుమార్తెను వెంకటేశ్ తల్లిదండ్రుల దగ్గర వదిలేసి, వీరు చోరీలకు పాల్పడుతున్నట్టు పోలీసులు తెలిపారు.

స్వాతంత్ర్య సమరయోధుడు రామచంద్రారెడ్డి సతీమణి

పూలమ్మ కన్నుమూత



పూలమ్మ(ఫైల్)

ఆత్మకూర్(ఎస్), జనవరి 14 : సూర్యాపేట జిల్లా ఆత్మకూర్(ఎస్) మండలంలోని కోటపహాడ్ గ్రామానికి చెందిన స్వాతంత్ర్య సమరయోధుడు కందాళ చిన్న రామచంద్రారెడ్డి సతీమణి కందాళ పూలమ్మ(90) ఆదివారం స్వగృహంలోని కోటపహాడ్‌లో మృతి చెందారు. తెలంగాణ సాయుధ పోరాటంలో చిన్న రామచంద్రారెడ్డి వీరోచిత ఉద్యమాలు చేశారు. మృతురాలు పూలమ్మ కొంతకాలంగా వృద్ధాప్యంతో అనారోగ్యానికి గురై ఆదివారం మృతి చెందారు. పూలమ్మకు నలుగురు కుమారులు, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. ఖమ్మం జిల్లా పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాళ వెంకటరెడ్డికి సమీప బంధవు.

యువకుడి ఆత్మహత్య

చౌటుప్పల్ రూరల్ జనవరి 14: కుటుంబ కలహాలతో యువకుడు ఆత్మహత్యకు పాల్పడ్డాడు. చౌటుప్పల్ సీఐ దేవేందర్ తెలిపిన వివరాల ప్రకారం.. చౌటుప్పల్ మండలం చిన్నకొండూరు గ్రామానికి చెందిన చింతల కిరణ్(26) ఆదివారం ఇంట్లో ఎవరు లేని సమయంలో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కుటుంబ కలహాలతో కిరణ్ ఆత్మహత్యకు పాల్పడినట్లు ప్రాథమిక సమాచారం అందినట్లు సీఐ దేవేందర్ తెలిపారు. కిరణ్‌కు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. చిన్నకుమార్తె జన్మించి 11 రోజులే అవుతోంది.

అంగరంగ వైభవం.. గోదాదేవి కల్యాణం

ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా ఆదివారం ఉమ్మడి నల్లగొండ జిల్లాలో గోదాదేవి కల్యాణోత్సవాలను ఘనంగా నిర్వహించారు. కల్యాణ మండపాలను అలంకరించిన భక్తులు ఎదుర్కోలు, కల్యాణతంతులో పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. పలుచోట్ల ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

● నల్లగొండలో ముత్యాల తలంబ్రాలు, పట్టువస్త్రాలు సమర్పించిన మంత్రి వెంకట్‌రెడ్డి



కల్యాణోత్సవానికి హాజరైన భక్తులు

నల్లగొండకల్చరల్, జనవరి 14: ధనుర్మాస మహోత్సవాల్లో భాగంగా మార్గశిర శుద్ధ త్రయోదశి పర్వదినమైన ఆదివారం గోదా రంగనాథస్వామి దివ్య కల్యాణమహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య ఆదివారం రాత్రి గోదాదేవి, రంగనాథస్వామి కల్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. రెండో భద్రాద్రిగా పేరొందిన నల్లగొండ జిల్లా కేంద్రంలోని రామగిరి సీతారామచంద్ర స్వామి ఆలయంలో నల్లాన్ చక్రవర్తుల రామకృష్ణామాచార్య ఆధ్వర్యంలో నిర్వహించిన కల్యాణ మహోత్సవంలో ప్రజలు, ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు, భక్తుల సమక్షంలో రంగనాయకస్వామి గోదాదేవి మెడలో మంగళసూత్ర ధారణ చేశారు. అర్చకస్వాములు తొలుత స్వామి, అమ్మవార్లను పట్టు వస్త్రాలు, సకల ఆభరణాలతో దివ్య మనోహరంగా అలంకరించి కల్యాణవేదిక పైకి తీసుకువచ్చి ఆశీనులను చేశారు. పండితులు ధనుర్మాస వ్రత ప్రాశస్త్యాన్ని వివరించారు. కల్యాణోత్సవంలో భాగంగా మంతి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తన నివాసం నుంచి స్వయంగా నెత్తిన పెట్టుకొని సంప్రదాయబద్ధంగా పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలను ఊరేగింపుగా తీసుకువచ్చి స్వామి, అమ్మవార్లకు సమర్పించారు. వేడుకల్లో మంత్రి కుటుంబసభ్యులు, హైకోర్టు న్యాయమూర్తి ఎం.శ్రవణ్‌కుమార్ సభ్యులు ఆసీనులై కల్యాణాన్ని తిలకించి పరవశులయ్యారు. జిల్లా నలుమూలల నుంచే కాకుండా తెలంగాణ ప్రాంతం నుంచి భక్తులు అధిక సంఖ్యలో హాజరై కల్యాణాన్ని కన్నులారా తిలకించారు. ఆలయమంతా భక్తులతో కళకళలాడింది. కల్యాణ పీటలపై పెద్దసంఖ్యలో భక్తులు కూర్చున్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ కమిటీ మాజీ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, ఈవో జయరామయ్య స్వయంగా దగ్గర ఉండి ఏర్పాట్లను చూసుకున్నారు. కార్యక్రమంలో మునిసిపల్ ఇన్‌చార్జి చైర్మన్ అబ్బగోని రమేష్‌గౌడ్, పట్టణ అధ్యక్షుడు గుమ్మల మోహన్‌రెడ్డి, వంగాల అనిల్‌రెడ్డి, ఏదుళ్ల మధుసూదన్‌రెడ్డి, కౌన్సిలర్లు యామా కవితాదయాకర్, ఏసీ మహేందర్‌కుమార్, మాజీ చైర్మన్ చకిలం వేణుగోపాల్‌రావు, అంబటి నాగిరెడ్డి, రాము, శేఖర్, జిల్లా అధికారులు పాల్గొన్నారు. నల్లగొండ డీఎస్పీ శ్రీధర్‌రెడ్డి, టౌన్ సీఐలు, ఎస్‌ఐలు, తమ సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు. పెంటయ్య బ్యాండ్ విన్యాసాలు ఆకర్షణగా నిలిచాయి. పానగల్‌లోని వేంకటేశ్వరస్వామి ఆలయంలో కూడా స్వామి, అమ్మవార్ల కల్యాణం ఘనంగా నిర్వహించారు.



ముత్యాల తలంబ్రాలు, పట్టువస్త్రాలతో వస్తున్న మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి కుటుంబ సభ్యులు

యాదగిరికొండపై....

యాదగిరిగుట్ట: యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి సన్నిధిలో ఆదివారం రాత్రి గోదారంగనాథస్వామి పరిణయ పర్వాలు నేత్రపర్వంగా సాగాయి. ధనుర్మాసంలో విష్ణుచిత్తుడి కుమార్తె గోదాదేవి తిరుప్పావై(శ్రీవ్రతం) ఆచరించి తన ప్రాణవల్లభుడు రంగనాథుడిని పరిణయమాడిన ఘట్టాలను అర్చకబృందం, వేదపండితులు పాంచరాత్రాగమ శాస్త్రరీతిలో వైభవంగా నిర్వహించారు. ముందుగా స్వామి, అమ్మవార్లను పట్టువస్త్రాలు, బంగారు, ముత్యాలు, వజ్రాభరణాలతో దివ్యమనోహరంగా అలంకరించిన ఆచార్యులు ప్రధానాలయ ముఖమండపంలో ఎదురెదురుగా ప్రత్యేక వేదికలపై అధిష్ఠింపజేశారు. ముందుగా అలంకార సేవలను ప్రధానాలయ తిరువీధుల్లో వేదమంత్రపఠనాలు, మంగళవాయిద్యాల నడుమ నిర్వహించి ఊరేగింపు నయనందకరంగా సాగింది. దేవతల సర్వసైన్యాధ్యక్షుడు విశ్వక్సేనుడికి తొలిపూజలతో కల్యాణతంతు ఆరంభించి అచార్యులు శ్రీరంగనాథుడి అలంకరణలోని నృసింహుడికి యజ్ఞోపవీత ధారణ జరిపారు. జీలకర్ర బెల్లం తంతు చేపట్టిన అర్చకులు ఆళ్వారాచార్యులు విష్ణుచిత్తుడు రంగనాథుడి పాదప్రక్షాళన సంప్రదాయరీతిలో నిర్వహించారు.లోకకల్యాణం, విశ్వశాంతి కోసం శ్రీరంగనాథుడు గోదాదేవి(ఆండాల్) మెడలో మాంగళ్య ధారణ గావించిన పర్వాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం నూతన కల్యాణమూర్తులకు వేదమంత్ర పఠనాలతో ముత్యాలతలంబ్రాలను సమర్పించిన అర్చకులు ఆండాల్ అమ్మవారు ఆచరించిన శ్రీవ్రతం విశిష్టతను వివరించారు. ఈ వైదిక పర్వాలను దేవస్థాన ప్రధానార్చకులు నల్లన్‌థిఘళ్ లక్ష్మీనరసింహాచార్యులు, కాందూరి వెంకటాచార్యులు, అర్చకబృందం, వేదపండితులు నిర్వహించగా ఆలయ అనువంశిక ధర్మకర్త బి నరసింహమూర్తి, ఈవో రామకృష్ణారావు పాల్గొన్నారు.



యాదగిరికొండపై ఉత్సవ మూర్తుల ఊరేగింపు

నేడు అమ్మవారికి ఒడిబియ్యం సమర్పణ

యాదగిరిక్షేత్రంలో ధనుర్మాసమహోత్సవాల ముగింపుగా కల్యాణోత్సవం మురుసటిరోజున స్వామి, అమ్మవార్లకు ఒడిబియ్యం సమర్పించడం ఆచారం. ఒడిబియ్యం సమర్పణతో 30 రోజులుగా సంప్రదాయరీతిలో కొనసాగిన తిరుప్పావై పర్వాలు పరిసమాప్తమౌతాయని, మహిళా భక్తులు గోదా రంగనాథులకు ఒడిబియ్యం సమర్పించనున్నారు.



కల్యాణతంతు నిర్వహిస్తున్న అర్చకులు, హాజరైన భక్తులు



సూర్యాపేట జిల్లా కేంద్రంలో ..

● హాజరైన మాజీ మంత్రులు జగదీష్‌రెడ్డి, రాంరెడ్డి దామోదర్‌రెడ్డి

సూర్యాపేట కల్చరల్: ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీ వేంకటేశ్వర, శ్రీవేణుగోపాలస్వామి దేవాలయాల్లో ఆదివారం గోదాశ్రీనివాసుల కల్యాణమహోత్సవాన్ని కన్నుల పండువగా నిర్వహించారు. వేంకటేశ్వరస్వామి దేవాలయంలో ప్రధాన అర్చకుడు నల్లాన్ చక్రవర్తుల వేణుగోపాలచార్యులు వేకువజామునే స్వామిఅమ్మవార్లను ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు నిర్వహించి పట్టువస్త్రాలతో సుందరంగా అలంకరించారు. ప్రత్యేకంగా తయారు చేసిన కల్యాణమండంపంలో గోదాశ్రీనివాస స్వామివార్లకు కంకణాలు ధరింపజేసి కల్యాణోత్సవాన్ని శాస్త్రోక్తంగా జిలకర, బెల్లం, మాంగళ్యధారణలతో నిర్వహించారు. గోదాదేవి రచించిన 10 పాశురాలను పఠిస్తూ క్రతువు నిర్వహించారు. ఈ మహోత్సవంలో 1000 మందికి పైగా దంపతులు ఏకరూప దుస్తుల్లో కూర్చున్నారు. అంతకుముందు ముత్యాల తలంబ్రాలు, నూతన పట్టు వస్త్రాలతో ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్‌రెడ్డి దంపతులు, రాజ్యసభ సభ్యుడు బడుగుల లింగయ్యయాదవ్ దంపతులు దేవాలయానికి చేరుకోగా దేవాలయ అర్చకులు మంత్రాలు చదువుతూ పూర్ణకుంభం స్వాగతం పలికారు. కల్యాణోత్సవంలో మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి, రాంరెడ్డి సర్వోత్తమ్‌రెడ్డి, కొప్పుల వేణారెడ్డి, పోతు భాస్కర్ హాజరయ్యారు. అనంతరం రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ఇమ్మడి సోమనర్సయ్య, సుధాకర్ పీవీసీ ఎండీ మీలా మహదేవ్, 48వ వార్డు కౌన్సిలర్ వెలుగు వెంకన్నసంతోషి ఆధ్వర్యంలో వేలాది మంది భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో మునిసిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ, కొప్పుల వేణారెడ్డి, చకిలం రాజేశ్వర్‌రావు, మొరిశెట్టి శ్రీనివాస్, అంజద్‌అలీ, ఊర రాంమూర్తియాదవ్, గాయత్రి, గజ్జెల రవీందర్, ఆలయ అర్చకులు సంకర్షణాచార్యులు, శ్రీహరచార్యులు, హరిచరణ్ చార్యులు, వికాస తరంగిణి అధ్యక్షుడు టీఎస్‌వీ సత్యనారాయణ, బీఆర్ఎస్ నాయకులు, పట్టణ ప్రముఖులు, ఆండాళ్‌గోష్ఠి భక్త బృందం, వికాస తరంగిణి భక్త బృందం, పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.





వేడుకల్లో పాల్గొన్న ఎంపీ లింగయ్యయాదవ్, మాజీ మంత్రులు జగదీష్‌రెడ్డి, రాంరెడ్డి దామోదర్‌రెడ్డి, తలంబ్రాలు, పట్టువస్త్రాలను అర్చకులను అందజేస్తున్న ఎమ్మెల్యే జగదీష్‌రెడ్డి దంపతులు

భోగి ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలి

● *నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం*

నకిరేకల్, జనవరి 14: భోగ భాగ్యాలు అందించే భోగి పండుగ ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. భోగి పండుగ సందర్భంగా నకిరేకల్‌లోని ఆయన ఇంటి వద్ద భోగి మంటలు నిర్వహించారు. గంగిరెద్దుల ఆట విన్యాసాలను ఎమ్మెల్యే కుటుంబసమేతంగా తిలకించారు. ఈ సందర్భంగా వీరేశం మాట్లాడుతూ భోగి, సంక్రాంతి, కనుమ పండుగలను సంస్కృతి సంప్రదాయాలను కుటుంబ సమేతంగా సంబురంగా ఇంటింటా నిర్వహించుకోవాలని సూచించారు. భోగి సందర్భంగా మండలంలోని పాలెం లక్ష్మీనర్సింహస్వామి దేవాలయంలో ఆయన సతీసమేతంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఈ సందర్భంగా నకిరేకల్ నియోజకవర్గ ప్రజలందరికి భోగి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. వేర్వేరుగా జరిగిన ఆయా కార్యక్రమాల్లో టీపీసీసీ మేనిఫెస్టో కమిటీ సభ్యుడు చామల శ్రీనివాస్, మునిసిపల్ కౌన్సిలర్ గాజుల సుకన్యశ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



పాలెం లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే వీరేశం దంపతులు

రెండు బైక్‌లు ఢీకొని ఒకరు మృతి

శాలిగౌరారం, జనవరి 14: ప్రమాదవశాత్తు రెండు ద్విచక్ర వాహనాలు ఢీ కొని ఒకరు మృతి చెందగా మరొకరికి స్వల్పగాయాలయ్యాయి. ఈ ప్రమాదం శాలిగౌరారం మండలంలోని అడ్లూరు గ్రామ సమీపంలో ఆదివారం రాత్రి జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.... శాలిగౌరారం మండలం వల్లాల గ్రామానికి చెందిన భోనగిరి రాంరెడ్డి (45) శాలిగౌరారం నుంచి వల్లాలకు తన ద్విచక్ర వాహనంపై వెళ్తున్నాడు. శాలిగౌరారం మార్కెట్‌కు చెందిన పాంపాటి నాగరాజు నకిరేకల్ నుంచి శాలిగౌరారానికి వస్తుండగా ప్రమాదవశాత్తు రెండు వాహనాలు ఢీ కొన్నాయి. ఈ ప్రమాదంలో తీవ్ర గాయాలైన భోనగిరి రాంరెడ్డిని, స్వల్ప గాయాలైన పాంపాటి నాగరాజును 108లో నకిరేకల్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. రాంరెడ్డి తరలించిన వెంటనే మృతి చెందగా నాగరాజు చికిత్స పొందుతున్నాడు. మృతుడు రాంరెడ్డికి భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. రాంరెడ్డి భార్య పదేళ్ల క్రితం మృతి చెందింది. దీంతో ఇద్దరు కుమార్తెలు అనాథలుగా మారారు. రాంరెడ్డి మూడు నెలల క్రితం ప్రమాదవశాత్తు కాలు విరిగింది. అతని మృతితో వల్లాల గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.



రాంరెడ్డి (ఫైల్)

మఠంపల్లి కార్యదర్శి సస్పెన్షన్, సర్పంచ్‌కు షోకాజ్

● *అవినీతి, ఆరోపణల ఫిర్యాదుపై చర్యలు*

మఠంపల్లి, జనవరి 14: సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండల పంచాయతీ కార్యదర్శిగా పని చేసిన డి.శ్రీకాంత్‌రెడ్డిని సస్పెండ్ చేస్తూ కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేసినట్లు మండల ఎంపీవో ఆంజనేయులు తెలిపారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. పంచాయతీ కార్యకాలాపాల్లో జరిగిన అవినీతి, ఆరోపణలు, ఫిర్యాదుపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకున్నట్లు ఆయన తెలిపారు. హుజూర్‌నగర్ ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డి, డీఎల్‌పీవో శ్రీరాములు కొన్ని రోజుల క్రితం పంచాయతీ రికార్డులు, నిధుల లావాదేవీల సంబంధించిన రిజిస్టర్లను స్వాధీనం చేసినట్లు తెలిపారు. విచారణ నిమి త్తం శ్రీకాంత్‌రెడ్డిని సస్పెండ్ చేయగా, సర్పంచ్ మన్నెం శ్రీనివాస్‌రెడ్డికు షోకాజ్ జారీ చేసినట్లు తెలిపారు. కార్యదర్శి సస్పెండ్, సర్పంచ్‌కు షోకాజ్ రావడం మండలంలో చర్చనీయాంశంగా మారింది.

సుధాబ్యాంక్ సేవలు సద్వినియోగం చేసుకోవాలి

● *సుధా బ్యాంక్ సీఈవో పెద్దిరెడ్డి గణేష్*

హుజూర్‌నగర్‌రూరల్, జనవరి 14: సుధాబ్యాంక్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని పెద్దిరెడ్డి గణేష్ కోరారు. పట్టణంలోని బ్యాంకు కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సుధాబ్యాంక్ ద్వారా రాష్ట్రంలో సుమారు రూ.200 కోట్ల రూపాయలపైనే లావాదేవీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అన్ని వర్గాలకు రుణాలు అందిస్తున్నామన్నారు. చిరు వ్యాపారులకు, ఇళ్ల నిర్మాణానికి రుణాలు అందించి అండగా ఉంటున్నామని తెలిపారు. వీటితో పాటు సామాజిక సేవా కార్యక్రమాలు పెద్దఎత్తున నిర్వహిస్తున్నామన్నారు. బూరుగడ్డ దేవాలయంలో గోదాదేవి కల్యాణం సందర్భంగా భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో సురేష్, రవికుమార్, లక్ష్మణ్‌రావు, సైదులు, ఎంపీపీ గూడెపు శ్రీని వాస్, అరుణ్‌కుమార్, రాజారావు, సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



పూజల్లో పాల్గొన్న బ్యాంకు సీఈవో పెద్దిరెడ్డి గణేష్ దంపతులు

అలంకారప్రాయంగా మోడల్ మార్కెట్

» సూర్యాపేటలో రూ.30 కోట్లతో ఇంటిగ్రేటెడ్ మార్కెట్ » ఆసియాలోనే అతిపెద్దదిగా గుర్తింపు » ప్రారంభించిన వారం రోజులకే కూరగాయల వ్యాపారులు వెనక్కి



సూర్యాపేట జిల్లా కేంద్రంలోని నడ్డిబొడ్డున రూ.30 కోట్ల వ్యయంతో ఆసియా ఖండంలో అతి పెద్దదిగా నిర్మించిన ఇంటిగ్రేటెడ్ వెజ్ అండ్ నాన్‌వెజ్ మోడల్ మార్కెట్(మోడల్ మార్కెట్) అలంకారప్రాయంగా మారింది. రోడ్డుపైన కూరగాయలు విక్రయించే వారికి ఉచితంగా స్థలమిస్తామన్నా ఎవరూ ముందుకు రావడం లేదు. చిరు వ్యాపారుల కోసం నిర్మించిన మోడల్ మార్కెట్ వారికే ఉపయోగంలేకుండాపోయింది. ప్రజలు ఎవరూ మార్కెట్లోకి వెళ్లి కొనుగోలు చేసేందుకు ఆసక్తి చూపించకపోవడంతో ప్రస్తుతం అందులో ఎవరూ వ్యాపారాలు కొనసాగించడం లేదు. దీంతో అధికారులు తాళం వేయగా నిరుపయోగంగా మారింది.

- (ఆంధ్రజ్యోతి,సూర్యాపేట)

వ్యవసాయ ఉత్పత్తులకు మార్కెటింగ్ సౌకర్యం కల్పించాలనే ఉద్దేశ్యంతో గత బీఆర్ఎస్ ప్రభుత్వం సూర్యాపేట జిల్లా కేంద్రంలో గత పాత వ్యవసాయ మార్కెట్‌ను కూల్చివేసి సమీకృత వెజ్,నాన్‌వెజ్ మోడల్ మార్కెట్ నిర్మాణం చేపట్టింది. రూ.18కోట్ల అంచనాలతో మొదలుపెట్టిన మోడల్ మార్కెట్, నిర్మాణం పూర్తి చేసుకుని గతేడాది ఆగస్టు 20వ తేదీన ప్రారంభించారు. ఆరోజుకు మార్కెట్ నిర్మాణ వ్యయం రూ.30కోట్లు దాటింది. 6 ఎకరాల 2గుంటల విస్తీర్ణంలో ఇంటిగ్రేటెడ్ మోడల్ మార్కెట్‌ను రెండు అంతస్తుల్లో నిర్మించారు.అందులో వివిధ వ్యాపారాలకోసం బ్లాక్-ఏ, బ్లాక్-బీ, బ్లాక్-సీ, బ్లాక్-డీ, బ్లాక్-ఈ విభాగాలుగా విభజించారు. వీరికోసం 211 దుకాణాలను నిర్మించారు. బ్లాక్-ఏ(గ్రౌండ్ ఫ్లోర్‌లో) కూరగాయలు, వాణిజ్య దుకాణాలకు, బ్లాక్-బీలో పూల మార్కెట్, పరిపాలన కార్యాలయం, బ్లాక్-సీలో క్యాంటీన్, ఏటీఎం సెంటర్, సెక్యూరిటీ గార్డుల కోసం గదులతో పాటుగా మేనేజర్ గది కోసం కేటాయించారు. బ్లాక్-డీలో పండ్ల మార్కెట్, బ్లాక్-ఈలో మాంసాహారం(మటన్, చికెన్, చేపలు) వ్యాపారుల దుకాణాల కోసం కేటాంపులు చేశారు.

రెండేళ్ల కాల పరిమితితో టెండర్లు

మోడల్ మార్కెట్‌లోని బ్లాక్-ఏలోని కూరగాయల వ్యాపారులకు ఎలాంటి అద్దె లేకుండా కేటాయించాలని నిర్ణయించారు. ఆ మేరకు ఆ వ్యాపారంలో కొన్నేళ్లుగా కొనసాగుతున్న వారికి సీనియార్టీ పద్ధతిలో దుకాణాలను కేటాయించారు. ఇక మిగిలిన 211 వాణిజ్య దుకాణాలకు టెండర్లు పిలవగా 160 మంది బహిరంగ వేలంలో పాల్గొన్నారు. నెలకు అద్దెగా రూ.6వేలు, రూ.5వేలు చెల్లిస్తామని ముందుకువచ్చారు. వీరికి కూడా ఇంకా కేటాయింపులు కాలేదు. వేలంలో పాల్గొన్న వారిలో కొంతమంది ప్రస్తుతం దుకాణాలను తీసుకునేందుకు నిరాసక్తతతో ఉన్నారు. దీంతో ఆసియా ఖండంలోనే అతిపెద్ద ఇంటిగ్రేటెడ్ మోడల్ మార్కెట్‌గా పేర్కొన్న సూర్యాపేట ఇంటిగ్రేటెడ్ మోడల్ మార్కెట్ మనుగడ ప్రస్తుతం ప్రశ్నార్థకంగా మారింది.

ప్రారంభించిన వారం రోజులకే...

మోడల్ మార్కెట్‌ను ప్రారంభించిన వారం రోజుల పాటు కూరగాయల వ్యాపారులు విక్రయాలు మార్కెట్‌లోనే కొనసాగించారు. ఈ మార్కెట్‌లో దుకాణం లభించని కొందరు మార్కెట్ సమీపంలో దుకాణాలను ఏర్పాటు చేసుకున్నారు. దీంతో మార్కెట్ లోపలికి వెళ్లేందుకు ప్రజలు పెద్దగా ఆసక్తి చూపించలేదు. మార్కెట్ సమీపంలోని కూరగాయల వ్యాపారుల వద్దే విక్రయాలు కొనసాగడంతో మార్కెట్ లోపల వ్యాపారులు ఏమాత్రం గిట్టుబాటు కాలేదు. రోడ్డు వెంట వ్యాపారమే మేలని మార్కెట్‌లోని కూరగాయల వ్యాపారులు కూడా మార్కెట్ ఆవరణలోకి తమ వ్యాపారాలను తీసుకువచ్చారు. దీంతో మార్కెట్ లోపల విక్రయాలు పూర్తిగా నిలిచిపోయాయి. మార్కెట్ సమీపంలోని కూరగాయల వ్యాపారాలను మాన్పించే ప్రయత్నాలు మునిసిపల్ సిబ్బంది చేపట్టినా సాధ్యపడలేదు.

సకల సౌకర్యాలతో...

సకల సౌకర్యాలతో మోడల్ మార్కెట్ నిర్మించారు. జర్మన్ టెక్నాలజీ ఉపయోగించి 10 ఎంఎం మందం కలిగిన అల్ట్రావైలెట్ ఫిల్టర్ డూమ్ స్కైలాబ్‌గా ఏర్పాటు చేశారు. ఈ డూమ్ నుంచి సూర్యకాంతి పైపులు ద్వారా ప్రత్యేక లేజర్ బ్లో పైప్ ద్వారా ప్రతి దుకాణంలో రోజుకు 9 నుంచి 10 గంటల పాటు వెలుగు ఉండేలా నిర్మాణం చేశారు. అన్ని హంగులతో నిర్మించిన ఈ మోడల్ మార్కెట్‌ను 20 ఆగస్టు 2023న అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రారంభించారు.

మార్కెట్ విక్రయదారులకు అనుకూలంగా లేదు



ప్రతిష్ఠాత్మకంగా గత ప్రభుత్వం నిర్మించిన సమీకృత మార్కెట్ కూరగాయల విక్రయదారులకు అనుకూలంగా లేదు. దుకాణాలు చిన్నగా ఉన్నాయి. కనీసం 30 నుంచి 50 కిలోల కూరగాయలు విక్రయించే వారు ఇబ్బంది పడుతున్నారు. ప్రారంభించిన వారం తర్వాత తిరిగి రోడ్డు మీదికి వచ్చి కూరగాయలు విక్రయిస్తున్నారు.

- వెలుగు వెంకన్న, వార్డు కౌన్సిలర్

ఆరుబయటే బేరం బాగవుతుంది



మోడల్ మార్కెట్ లోపల ప్రజలు కూరగాయలు కొనుగోలు చేయడం లేదు. మార్కెట్ లోపల గేటు సమీపంలో ఉన్న వారి దగ్గరనే ప్రజలు కొనుగోలు చేస్తున్నారు. మార్కెట్ లోపల ఒక్కరిద్దరి దగ్గరనే కూరగాయలు కొనుగోలు చేస్తున్నారు. మార్కెట్‌లో గాలి,వెలుతురు సరిగా లేదు. రోజంతా బేరం చేసినా కనీసం రూ.300లు కూడా రావడం లేదు. వేల రూపాయలు ఖర్చు చేసి 10 రకాల కూరగాయలు కొనుగోలు చేస్తున్నాం. మార్కెట్ లోపల బేరాలు కాకపోవడంతో కూరగాయలు పాడైపోతున్నాయి. ఆర్థికంగా పోతున్నాం. మార్కెట్ వెలుపల కూరగాయలు అన్ని అమ్ముడుపోతున్నాయి. కూరగాయలకు పెట్టిన పెట్టుబడి పోగా, కొంత లాభాలు కూడా వస్తున్నాయి. వరసగా రేకుల షెడ్డులు వేసి మార్కెట్ నిర్మాణం చేసే ఉంటే బాగుండు.

- నాగమ్మ, కూరగాయల వ్యాపారి

సంక్రాంతి తర్వాత చర్యలు తీసుకుంటాం



సంక్రాంతి తర్వాత మోడల్ మార్కెట్‌లో కూరగాయల విక్రయాలను చేపట్టేలా చర్యలు తీసుకుంటాం. ఆరుబయట విక్రయాలు జరుగకుండా చూస్తాం. మార్కెట్ లోపల విక్రయాలు జరపాలని పలుమార్లు వారికి సూచనలు చేశాం. సంక్రాంతి పండుగ తర్వాత కూరగాయల విక్రయదారులను మార్కెట్ లోపల వ్యాపారం చేసే విధంగా చర్యలు తీసుకుంటాం. ఇతర దుకాణదారులకు కూడా దుకాణాలు కేటాయిస్తాం.

- రామాంజులరెడ్డి, మునిసిపల్ కమిషనర్, సూర్యాపేట

ప్రణాళిక లోపం..

సమీకృత మోడల్ మార్కెట్‌ను లోపాలతో నిర్మించారని కూరగాయల విక్రయదారులు ఆరోపిస్తున్నారు. మార్కెట్ నిర్మాణం జరిగేటప్పుడే కూరగాయల మార్కెట్ కమిటీని సంప్రదించి చేస్తే బాగుండేదని అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. మోడల్ మార్కెట్ గదుల రూపంలో కాకుండా రేకుల షెడ్డుల రూపంలో నిర్మించి ఉంటే బాగుండేదన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. రేకుల షెడ్డుల రూపంలో వరసగా నిర్మించి ఉంటే గాలి, వెలుతురుతో పాటుగా అన్ని సౌకర్యాలు ఉండేవంటున్నారు. కూరగాయల వ్యాపారుల అభిప్రాయం తీసుకుని మార్కెట్ నిర్మాణం చేసి ఉంటే కోట్ల రూపాయలు మిగిలే అవకాశం ఉండేదని మరికొందరు వ్యాపారుల వాదన.



ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ఆవరణలో కూరగాయలు విక్రయిస్తున్న చిరువ్యాపారులు

ఆధ్యాత్మికతతో మానసిక ప్రశాంతత

● అభయాంజనేయస్వామి ఆలయంలో ఎమ్మెల్యే బీఎల్ఆర్ పూజలు

అడవిదేవులపల్లి, జనవరి 14: ఆధ్యాత్మికతతో మానసిక ప్రశాంతత లభిస్తుందని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి హాజరై అన్నారు. మండలంలోని ముదిమాణిక్యం గ్రామంలో కొలువైన శ్రీ అభయాంజనేయస్వామి ఆలయ మూడవ వార్షికోత్సవాన్ని ఆదివారం భక్తులు ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా వేదపండితులు స్వామివారికి హోమాలు నిర్వహించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వార్షికోత్సవానికి ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి హాజరై స్వామివారిని దర్శించుకొని పూజలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి తనవంతుగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు స్కైలాబ్ నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పాదిల శ్రీనివాస్, నాయకులు, కార్యకర్తలు, భక్తులు పాల్గొన్నారు.


పెద్దకాపర్తిలో...


చిట్యాలలో భోగి వేడుకల్లో పాల్గొన్న ప్రజలు




చండూరులో భోగి వేడుకల్లో పాల్గొన్న భక్తులు


తిరుమలగిరిసాగర్: గోదా కల్యాణంలో పాల్గొన్న భక్తులు


నల్లగొండలో ముగ్గులు వేస్తున్న మహిళలు


హాలియా: గోదా కల్యాణంలో భాగంగా తాళి చూపుతున్న అర్చకుడు


ముగ్గులో చిన్నారి


కనగల్: కల్యాణోత్సవంలో పాల్గొన్న భక్తులు


నల్లగొండ: వీటీ కాలనీలో భోగి వేడుకల్లో పాల్గొన్న నాయకులు

వైభవంగా భోగి వేడుకలు

సంక్రాంతి పర్వదినంలో భాగంగా మొదటి రోజు జిల్లాలోని ప్రజలు ఆదివారం తెల్లవారు జామునే భోగి వేడుకలను సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. మహిళలు ఇంటి ముందు వివిధ రంగులతో ముగ్గులను అలంకరించి గొబ్బెలను ఏర్పాటు చేశారు. సంప్రదాయ దుస్తులను ధరించి భక్తితో భోగి మంటలను కాచి పాత వస్తువులను అందులో వేసి వేడుకలు జరిపారు. హరిదాసు కీర్తనలు ప్రదర్శించారు. సంస్కృతి సంప్రదాయాలు ఉట్టిపడేలా సంక్రాంతి పండుగ నిర్వహిస్తున్నారు. రైతులు సుఖసంతోషాలతో ఉండాలని, చీకటి నుంచి వెలుగు వచ్చే మకర సంక్రాంతిలో చెడు పారదోలి ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని ఆకాక్షించారు. ధనుర్మాసం పూర్తవడంతో పాటు భోగిని పురస్కరించుకొని జిల్లాలోని పలు ఆలయాల్లో శ్రీగోదాదేవి రంగనాయక స్వామివారి కల్యాణాన్ని ఘనంగా నిర్వహించారు.

(ఆంధ్రజ్యోతి న్యూస్‌నెట్‌వర్క్)


భోగి వేడుకను ప్రారంభిస్తున్న కంచర్ల


శాలిగౌరారంలో కల్యాణతంతు


దేవరకొండ : గోదా కల్యాణంలో పాల్గొన్న ఎమ్మెల్యే బాలునాయక్

క్రీడాస్ఫూర్తితో పోటీల్లో పాల్గొనాలి


ఇందుగులలో కబడ్డీ పోటీలను ప్రారంభిస్తున్న పాశం రాంరెడ్డి

మాడ్గులపల్లి, దేవరకొండ, చిట్యాల, జనవరి 14: క్రీడాకారులు క్రీడాస్ఫూర్తితో క్రీడల్లో పాల్గొనాలని జడ్పీ ఫ్లోర్ లీడర్ పాశం రాంరెడ్డి అన్నారు. అంబేడ్కర్ యూత్ ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా మండలంలోని ఇందుగుల గ్రామంలో ఆదివారం నిర్వహిస్తున్న జిల్లా స్థాయి కబడ్డీ పోటీలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. గ్రామంలో కబడ్డీ పోటీలను నిర్వహించడంపై ఆయన అంబేడ్కర్ యూత్ సభ్యులను అభినందించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ పుల్లెంల సైదులు, డీసీసీబీ డైరెక్టర్ పాశం సంపత్‌రెడ్డి, రొట్టె రమేష్, రమేష్, ముత్తినేని శ్యాంసుందర్, నలపరాజు శ్రీనివాస్, రహీం, మోష, రమేష్, శ్రీనివాస్‌రెడ్డి, యాదగిరి, సిద్దార్థరెడ్డి, ఇంద్రారెడ్డి, మమత, సతీష్, శేఖర్ పాల్గొన్నారు.

● క్రీడలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయని పీసీసీ సభ్యుడు, చిత్రియాల పీఏసీఎస్ చైర్మన్ జాల నర్సింహారెడ్డి అన్నారు. దేవరకొండ మండలం మైనంపల్లిలో పది రోజులుగా జరుగుతున్న కొర్ర రమేష్‌నాయక్ స్మారక క్రికెట్ పోటీలు ఆదివారం ముగిశాయి. ఈ పోటీల్లో విజేతలకు ఆయన బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కొండూరు పవన్, లెండాల మోహన్, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి కొర్ర రాంసింగ్‌నాయక్, మైనంపల్లి ఉప సర్పంచ్ వెంకట్, మకట్, సుమన్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

● క్రీడలు మానసికోల్లాసాన్ని కలిగిస్తాయని మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు అన్నారు. సంక్రాంతి సందర్భంగా చిట్యాలలో ఐద్వా, డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీల విజేతలకు ఆయన బహుమతులు అందజేసి మాట్లాడారు. ముగ్గుల పోటీలు మహిళల్లో సృజనాత్మకతను వెలికితీస్తాయన్నారు. క్రీడలకు బడ్జెట్‌లో ప్రాధాన్యత నివ్వాలని కోరారు. కార్యక్రమంలో ఐద్వా రాష్ట్ర కమిటీ సభ్యురాలు జిట్ట సరోజ, జిట్ట నగేష్, శీలా రాజయ్య, మేడి సుగుణమ్మ, బొడ్డు బాబురావు పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా మా క్లయింట్ అయిన శ్రీ మేదరి ఆరోగ్యం, తండ్రి దేవసహాయం, రిటైర్డ్ ఎంప్లాయి, R/o.12-192, దేవరకొండ టౌన్ మరియు మండలము, నల్లగొండ జిల్లా గారు తన ఇంటికి సంబంధించిన ఒరిజినల్ రిజిస్టర్ దస్తావేజు నెంబర్: 1265/1986ను ఇటీవల పోగొట్టుకున్నారు. ఇట్టి దస్తావేజు ద్వారా సర్వే నెంబర్ 754లోని బ్లాక్ నెంబర్ 12 ప్లాట్ నెంబర్. 4, 121 గజములు గల దానిని దేవరకొండలో కొని ఉన్నారు. ఇట్టి దస్తావేజు ఎవరికైనా దొరికినచో మాకు గాని మా క్లయింట్ శ్రీ యం.ఆరోగ్యం గారికి అందజేయగలరు, అలాగే ఇట్టి షెడ్యూల్ ఆస్తికి సంబంధించి ఎవరికైన క్లైములు అభ్యంతరములు ఉన్నచో వారం రోజులలో తెలియజేయగలరు.

ఇట్లు: విష్ణుకంటి గౌరీ శంకర్, M.A., LL.M, విష్ణుకంటి రమా శంకర్, M.A., LL.B, న్యాయవాదులు, దేవరకొండ, సెల్ నెంబర్: 9848896788

చెర్వుగట్టుపైకి వేంచేసిన అమ్మవారు

నార్కట్‌పల్లి, జనవరి 14: మండలంలోని చెర్వుగట్టు పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో వచ్చే నెల జరగనున్న స్వామివారి బ్రహ్మోత్సవాల సందర్భంగా పార్వతీ మాత ఉత్సవ విగ్రహాన్ని ఆదివారం గుట్టపైకి తీసుకువచ్చారు. ఉత్సవాల ప్రతీ యేటా సంక్రాంతి పర్వదినం భోగి రోజున పులగం ప్రసాదం నైవేద్యంగా ఆరగించిన అనంతరం అమ్మవారిని గుట్ట కింద ఉన్న ఆలయం నుంచి గుట్టపైన ఉన్న ప్రధానాలయానికి చేర్చడం సంప్రదాయంగా వస్తుంది. ఇందులో భాగంగానే ఆలయ ప్రధానార్చకుడు పోతులపాటి రామలింగేశ్వరశర్మ, సహార్చకులు సతీష్‌శర్మ, సురేష్‌శర్మ, శ్రీకాంత్‌శర్మ, వేద పండితుల మంత్రోచ్చారణల నడుమ ప్రత్యేక పూజలు నిర్వహించారు. సన్నాయి, మంగళ వాయిద్యాలు భక్తుల శివన్నామస్మరణల నడుమ పల్లకి సేవతో అమ్మవారిని గుట్టపైకి చేర్చారు. ఉత్సవాల అనంతరం తిరిగి అమ్మవారిని గజవాహన సేవతో గుట్టకింద ఉన్న అమ్మవారి ఆలయానికి చేర్చనున్నారు. ఈ వేడుకల్లో ఆలయ సిబ్బంది వల్లూరి శంకర్, యాదగిరి, రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.


పల్లకిసేవతో పార్వతీ అమ్మవారిని గుట్టపైకి చేర్చుతున్న అర్చకులు

ఆలయ నిర్మాణానికి సహకారం : మంత్రి

నల్లగొండ కల్చరల్, జనవరి 14: జిల్లా కేంద్రంలోని మునుగోడు రోడ్డులో గల హనుమాన్‌నగర్‌లో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ అభయాంజనేయస్వామి ఆలయానికి తనవంతు సహాయ సహకారాలు అందిస్తానని రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. ఆదివారం మంత్రి నివాసంలో ఆలయ కమిటీ నిర్వాహకులు కలిసి ఫిబ్రవరి 11న ఆలయ విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవ కార్యక్రమానికి రావాలని ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి తన సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, జీవీయాదవ్ ఆధ్వర్యంలో మంత్రిని కలిసిన వారిలో వేనేపల్లి లక్ష్మణ్‌రావు, రాజయ్య, నన్నూరి రాంరెడ్డి, ఇటుకాల కృష్ణయ్య, యాదగిరి, సతీష్, కంది సూర్యనారాయణ తదితరులు ఉన్నారు.

పనులను వెంటనే పూర్తి చేయాలి

మాడ్గులపల్లి, జనవరి 14: మండలంలోని ఇందుగుల పాఠశాలలో అసంపూర్తిగా ఉన్న పనులను వెంటనే పూర్తి చేయాలని జడ్పీ ఫ్లోర్‌లీడర్ పాశం రాంరెడ్డి అన్నారు. ఆదివారం ఆయన ఇందుగుల పాఠశాలను పరిశీలించి మాట్లాడారు. పాఠశాలలో ఒకే తరగతి గది ఉండటంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని నిర్మాణంలో ఉన్న పనులను వెంటనే పూర్తి చేయాలన్నారు. మండలంలోని ఆయా పాఠశాలల్లో మన ఊరు - మన బడి కింద చేపట్టిన పనులను పూర్తి చేసి విద్యార్థుల ఇబ్బందులను తొలగించాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ పుల్లెంల సైదులు, పాశం సంపత్‌రెడ్డి, కల్లు శ్రీనివాస్‌రెడ్డి, కట్టా శ్రీనివాస్‌రెడ్డి, యాదయ్యచారి తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం...

గుర్రంపోడు: మైనార్టీ గురుకులాల్లో పనిచేసే టీచింగ్, నాన్‌టీచింగ్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలని సంఘం జిల్లా నాయకుడు బాబా నజీరుద్దీన్ అన్నారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, పీఆర్సీ బకాయిలు చెల్లించాలని, 12 నెలలకు వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ డిమాండ్లపై ఇటీవల ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను, మైనార్టీ గురుకుల కార్యదర్శి అయేషామస్రత్ ఖానంను కలిసినట్లు తెలిపారు. త్వరలో ఉమ్మడి నల్లగొండ జిల్లా కమిటీ వేసి కార్యచరణ రూపొందించనున్నట్లు తెలిపారు.

మిర్యాలగూడ టౌన్: సర్పంచుల పదవీకాలం పొడిగించాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ ప్రభుత్వాన్ని కోరారు. పంచాయతీ ఎన్నికలు ఇప్పట్లో నిర్వహించే పరిస్థితి లేనందున వారి పదవీ కాలాన్ని పొడిగిస్తే అభివృద్ధికి ఆటంకం లేకుండా ఉంటుందన్నారు. సర్పంచులు అప్పులు తెచ్చి గ్రామాల్లో పనులు చేయించారని వారి బిల్లులు చెల్లించాలని అన్నారు. సమావేశంలో నాయకులు బంటు వెంకటేశ్వర్లు, రాంబాబు, అంజి నాగరాజు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

నార్కట్‌పల్లి: ధనుర్మాసం సంక్రాంతి పర్వదినం సందర్భంగా నార్కట్‌పల్లి మండలం మాండ్ర శివారులోని నార్లగుట్టపై కొలువై ఉన్న ఉత్తరగిరి కరుణాలక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో ఆదివారం సామూహిక సత్యదేవుని వ్రతాలను ఆచరించారు. ఆలయ అర్చకుడు ఉత్తరాపల్లి నర్సింహచార్యుల ఆధ్వర్యంలో ఈ వ్రతార్చనలు జరిగాయి. అనంతరం అయోధ్య అక్షింతలను భక్తులకు అందజేశారు. కార్యక్రమంలో మల్లెబోయిన రమేష్, మత్స్యగిరి, తరాల శ్రీను, మల్లేష్, సైదులు, సంతోష్ పాల్గొన్నారు.

కొండమల్లేపల్లి: కొండమల్లేపల్లిలోని షిలోహ మినీస్ట్రీస్ ఆధ్వర్యంలో ఈనెల 16న మండల కేంద్రంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు షిలోహ చర్చి నిర్వాహకులు తెలిపారు. మంగళవారం నిర్వహించే వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

నకిరేకల్: మండలంలోని చందుపట్ల జడ్పీ హైస్కూల్‌కు చెందిన విద్యార్థులు ఆర్థిక ఇబ్బందులతో కుటుంబపోషణ భారమై సతమతమవుతున్న స్నేహితురాలికి ఆర్థికసాయం అందజేశారు. ఇదే బ్యాచ్‌కు చెందిన దుస్స పరమేశ్వరి భర్త ఐదేళ్ల క్రితం మృతి చెందాడు. దీంతో ఆమె ఆర్థిక సమస్యలతో తీవ్ర ఇబ్బంది పడుతుంది. విషయం తెలుసుకున్న ఆమె స్నేహితులు రూ.28,500 ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో అల్లి సైదులు, కోట్ల సాగర్, జిల్లా కరుణాకర్, సొల్లేటి ఉపేంద్రాచారి, రమాదేవి, స్వప్న, పురుషోత్తం, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

చిట్యాల రూరల్: చిట్యాల మండలం వెలిమినేడులో పీఏసీఎస్ చైర్మన్ రఘుమారెడ్డి, పాలసంఘం చైర్మన్‌గా మారగోని యాదయ్యలను కాంగ్రెస్ నాయకురాలు పారిజాతనర్సింహ ఆధ్వర్యంలో సన్మానించారు.

































PLOT FOR SALE

★ సంక్రాంతి బంపర్ ఆఫర్... 1 ప్లాటు బుకింగ్‌పై 6 గ్రా. గోల్డ్ ఫ్రీ. 120 చ.గజాల ప్లాటు రూ. 2,40,000/-, యాదగిరి గుట్ట @ ఆలేరు. Cont.:9030769178

AJH-002106

బిజినెస్ ఆఫర్

★ ఈ జన్మలోనే మోక్షము పొందవలెనని అనుకుంటున్నారా? అయితే మాండ్యుక ఉపనిషత్తు (సంక్షిప్తం) చదవండి. సాధన చేయండి. మోక్షమును పొందండి. ఉన్నవి 12 శ్లోకాలు మాత్రమే. వాటిని సాధన చేస్తే చాలు మోక్షము పొందడం తథ్యము. సన్యశించడం వంటివి అవసరం లేదు. మీ పనులు మీరు చేసుకొనవచ్చును. పాపులు, పుణ్యులు కులమతాలనే తేడా లేకుండా అందరూ అర్హులే. మాండ్యుక ఉపనిషత్తు ఇప్పుడు మనకు అందుబాటులో ఉన్నవి. విక్రేతలకు మంచి అవకాశం. క్వాంటిటీని బట్టి మంచి ఆఫరు ఉన్నది. సంప్ర॥ డా॥ కంచర్ల రంగయ్య, సెల్: 7995995204.

AJY_15178

ADMISSIONS

★ రెగ్యులర్ & డిస్టెన్స్ : డిగ్రీ, PG, డిప్లొమా, B.Tech, M.Tech, D-Pharma, B-Pharma, B.Sc(Agri), B.Sc(Nursing), B.Ed., MBA, MCA Eligible for all Govt Jobs & Further studies. Ph:8866977112 /339 AJH-14065

4 Lines CLASSIFIED
NLG+SRPT+YGT (3Dist)
210/- Only
Extra Line 45/- Only
For Ads Contact :
NALGONDA DIST 9985413365, 9985413656
SURYAPET DIST 9703618713, 9985401015
YADADRI BHONGIRI DIST 9177572576